నల్ల బ్యాడ్జీ ధరించి నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

నల్ల బ్యాడ్జీలతో న్యాయవాదుల నిరసన

వేములవాడలో కోర్టు విధులను బహిష్కరించిన న్యాయవాదులు

వేములవాడ, జూన్ 20: వేములవాడలో న్యాయవాదులు నల్ల బ్యాడ్జీలు ధరించి శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, హైదరాబాద్‌లోని సిటీ సివిల్ కోర్టు బార్ అసోసి యేషన్ మాజీ క్యాషియర్ పీ నారాయణను కొంతమంది వ్యక్తులు కిడ్నాప్ చేసి అమానుషంగా దాడి చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వేములవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం వేములవాడ కోర్టు ముందు న్యాయవాదులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యక్షుడు కటకం జనార్ధన్, న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, నేరెళ్ల తిరుమల్ గౌడ్, పొత్తూరు అనిల్ కుమార్, గుడిసె సదానందం, కిశోర్ రావు, కోడిమ్యాల పురుషోత్తం, పెంటరాజు, సుధాకర్ రెడ్డి, పర్లపల్లి అంజయ్య, నక్క దివాకర్, పిల్లి మధు, అంజయ్య, మాదాసు దేవయ్య, కమటం అంజ య్య, గోగికారి శ్రీనివాస్, నాగుల సంపత్, శంకర్, నవీన్, నడిగట్ల హరికృష్ణ, భీమా మహేశ్, కనికరపు శ్రీనివాస్, జెట్టి శేఖర్, అనిల్ కుమార్, పొత్తూరు మల్లేశ్, గుజ్జే మనోహర్, వడ్లకొండ శ్రీకాంత్, మహిళా న్యాయవాదులు జక్కుల పద్మ, బూర సరిత తదితరులు ఉన్నారు.

తెలంగాణకు అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తేవాలి

రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి

మాట్లాడుతున్న శివసేనారెడ్డి

రాజన్న సిరిసిల్ల, జూన్ 20 (నమస్తే తెలంగాణ) : క్రీడాపోటీల్లో అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు గుర్తింపు తేవాలని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి పిలుపునిచ్చారు. క్రీడాకారుల్లో నైపుణ్యతను పెంపొందించి దేశానికి దిక్సూచిలా నిలుపాలన్నదే ప్రభుత్వ సంకల్పమన్నారు. జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో శుక్రవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో కలిసి ఆర్చరీ అకాడమిని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జిల్లా కేంద్రంలో క్రీడాకారుల కోసం జిమ్, స్విమ్మింగ్ పూల్ ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సీఎం కప్ గ్రామ స్థాయిలో నిర్వహించి క్రీడాకారుల్లో నైపుణ్యాన్ని పెం పొందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. తెలంగాణలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, గ్రామీణ స్థాయిలో మెరికల్లాంటి క్రీడాకారులను తయారు చేయాలన్నదే లక్ష్యమన్నారు. క్రికెట్ స్టేడియానికి జిల్లా కేంద్రంలో స్థలం కేటాయించడం జరిగిందన్నారు. నిధులు ఎక్కువ జిల్లాకు మంజూరు చేసి క్రీడాకారులకు చేయూత నివ్వాలని కోరారు. కేకే మహేందర్‌రెడ్డి, వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు చెన్నమనేని శ్రీకుమార్, వ్యవసాయ కమిటీ చైర్ పర్సన్ వెల్ముల స్వరూప, సంగీతం శ్రీనివాస్, కాముని వనిత తదితరలు పాల్గొన్నారు.

భరోసా కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి : ఎస్పీ

రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పీ మహేశ్ బీ గితె

తెలంగాణ చౌక్, జూన్ 20: మహిళలు, చిన్నారులకు అండగా భరోసా కేంద్రాలను ఉన్నా యని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ మహేశ్ బీ గితే సూచించారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని శ్రీనగర్‌లో ఉన్న భరోసా కేంద్రాన్ని శుక్రవారం పరిశీలించి, మాట్లాడారు. లైంగిక, భౌతిక దాడులకు గురైన బాధితులకు భరోసా కేంద్రాల్లో న్యాయ, సైకలాజికల్, కౌన్సిలింగ్, వైద్యపరంగా తీసుకుంటున్న చర్యలు, మహిళల వేధింపులపై తదితర వివరాలను అడిగి తెలసుకున్నారు. ఫోక్సో చట్టం పరిధిలోకి వచ్చే కేసుల్లో బాధిత మహిలను అక్కును చేర్చుకొని సహాయం చేయడం, ప్రభుత్వం నుంచి నష్ట పరిహారం ఇప్పించునున్నట్లు తెలిపారు. భరోసా సెంటర్ సేవలపై జిల్లాలోని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. డీసీఆర్బీ సీఐ నాగేశ్వర్‌రావు, సిబ్బంది ఉన్నారు.

ఆర్అండ్‌బీ రోడ్డు నిర్మాణానికి ఈజీఎస్ నిధులు

నిబందనలు సరిగా లేవని స్థానికుల వ్యతిరేకం

ఇల్లంతకుంట, జూన్ 20 ; మండల కేంద్రంలో ఆర్అండ్‌బీ రోడ్డు నిర్మాణానికి ఈజీఎస్ నిధులను వాడుకొని సీసీ రోడ్డు నిర్మించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు నిర్మాణంలో నిబంధనలు లేకుండా ఇష్టారాజ్యంగా నిర్మాణం చేస్తున్నారని స్థానికులు వ్యతిరేకించారు. శుక్రవారం మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సీసీ రోడ్డు ఇష్టానుసారంగా నిర్మిస్తున్నారని, రోడ్డుపై విద్యుత్ పొల్లు ఉన్నా వాటిని తొలగించకుండా రోడ్డు నిర్మాణం చేస్తున్నారని, గతంలో ని ర్మించిన డ్రైనేజీపై సీసీ రోడ్డు పైకప్పుగా పోయడంతో ప్రమాదాలు జరుగుతాయని గ్రామస్తులు ప్రత్యేక అధికారి డీఈ శ్రీనివాస్‌కు విన్నవించారు. గ్రామంలో ఒకే కొలత కాకుండా పలు విధాలుగా చేయడం అందుకే వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈజీఎస్ నిధులను గ్రామంలోని వీధుల్లో సీసీ రోడ్లకు వాడుకోవాలి గాని, ఆర్ అండ్ బీ రోడ్డుకు వాడడం సరికాదన్నారు. నూతన రోడ్డు నిర్మాణం ఒకే కొలత ఉండాలని ప్రత్యేకాధికారికి తమ సమస్యలను విన్నవించారు. డీఈ మాట్లాడుతూ, సమస్యల పైఅధికారులకు తెలియజేసి సమస్య రాకుండా చూస్తానన్నారు. గ్రామ అభివృద్ధికి అందరు సహకరించాలన్నారు. ట్రాన్స్‌ఫార్మార్ ప్రధాన సమస్యగా ఉందని దానిని వెంకటనే స్థాన చలనం చేస్తే రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయడానికి వీలు అవుతుందని ఏఈకి మరోమారు లేటర్ ఇచ్చామని పంచాయతీ కార్యదర్శి వరుణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

గర్భిణులకు యోగా ఒక వరం

- జిల్లా సంక్షేమాధికారి లక్ష్మీరాజం
- కలెక్టరేట్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

కలెక్టరేట్, జూన్ 20 : గర్భిణులకు యోగా ఒక వరంలాంటిదని, ప్రతి గర్భిణీ యోగాసనాలతో ఆరోగ్యవంతమైన పిల్లలకు జన్మనివ్వవచ్చని జిల్లా సంక్షేమ అధికారి పీ లక్ష్మీరాజం సూచించారు. ఈ మేరకు శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని మహిళా శిశు దివ్యాంగులు వయవృద్ధులు , ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సంక్షేమ శాఖ తరపున కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాలతో కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో గర్భిణులకు, బాలింతలకు, అంగన్‌వాడీ టీచర్లకు యోగాపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అంత ర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని మహిళల ఆరోగ్యాన్ని మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేకంగా ఆర్య జనని అనే ప్రత్యేక కార్యక్రమం ద్వారా ఈ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా ముఖ్యంగా మహిళలు గర్భిణీ, బాలింత సమయంలో చేయాల్సిన ప్రత్యేక ఆసనాలు, ప్రత్యేక ధ్యానం, ప్రత్యేక యోగా పద్ధతులపై వివరించారు. ఈ పద్ధతులను ఉపయో గించడం ద్వారా పుట్టబోయే శిశువు ఆరోగ్యంగా ఉండడంతో పాటు సాధారణ ప్రసవాలు జరుగుతాయని జిల్లా సంక్షేమ అధికారి పీ లక్ష్మీరాజం వివరించారు. అలాగే జిల్లా వైద్యాధికారి రజిత మాట్లాడుతూ.. యోగ పద్ధతులు నేర్చుకోవడం ద్వారా సాధారణ ప్రసవాలు జరుగుతాయని చెప్పారు. మన దేశంలో ఉమ్మడి కరీంనగర్, సిరిసిల్ల జిల్లా సీ సెక్షన్‌లో అత్యధిక శాతంతో ముందున్నాయన్నారు. చిన్న పిల్లల వైద్య నిపుణుడు సురేంద్రబాబు, సీడీపీవోలు సౌందర్య, ఉమారాణి, జిల్లా మిషన్ కోఆర్డినేటర్ రోజా, సూపర్వైజర్లు పోషణ అభియాన్ కోఆర్డినేటర్ బాలకిషన్, ఇంఛార్జి ప్రొటెక్షన్ ఆఫీసర్ శ్రీనివాస్, చైల్డ్ హెల్ప్ లైన్ కో-ఆర్డినేటర్ పరమేశ్వర్, సఖి కో ఆర్డినేటర్ మమత, అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కలెక్టరేట్, జూన్ 20 : రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల స్టడీ సర్కిల్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించే యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్-కమ్-మెయిన్స్) బ్యాచ్ 2025-26 సంవత్సరంలో ప్రవేశం కోసం జిల్లాలోని అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి బీ రాజమనోహర్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 సంవత్సరానికి టీజీఎస్‌సీ స్టడీ సర్కిల్ హైదరాబాద్‌లో (10) నెలల వ్యవధికి ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్ పోగ్రాం, యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ బ్యాచ్‌లో ప్రవేశానికి 13-7-2025 రోజున జరిగే పరీక్షకు సిరిసిల్ల జిల్లాలోని అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఏదేని గ్రాడ్యుయేషన్ తోపాటు అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ నిరుద్యోగ అభ్యర్థులు ఆదాయం 3 లక్షల లోపు ఉండాలన్నారు. దరఖాస్తు చేసుకొనే అభ్యర్థుల ఈ నెల 18 నుంచి జూలై 7 వరకు http://tsstudycircle.co.in Websiteలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాల కోసం ఫోన్ నంబర్ 040-23546552, 8121626423ను సంప్రదించాలన్నారు.

సిరిసిల్ల అభివృద్ధికి కాంగ్రెస్ చేసింది శూన్యం

- దమ్ముంటే రూ.40 కోట్లు మంజూరు చేయించాలి
- బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి

మాట్లాడుతున్న బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి

సిరిసిల్ల టౌన్, జూన్ 20 : సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 18 నెలల ప్రజాపాలనలో పట్టణాభివృద్ధికి చేసిందేమి లేదని బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి అన్నారు. ఈ మేరకు శుక్రవారం సిరిసిల్ల పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏఎంసీ చైర్మన్ హోదాలో ఉన్న వారు ప్రజలను తప్పుదోవ పట్టించడం ఎంతవరకు సమంజ సమని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో సిరిసిల్ల పట్టణ అభివృద్ధి కోసం మంజూరు చేసిన రూ. 40 కోట్లు టెండర్, నిధులను నిలిపివేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. దీంతో మా పాలకవర్గం కేటీఆర్ సహకారంతో రూ. 2 కోట్లు రాజ్యసభ నిధులు మంజూరు చేసుకున్నామన్నారు. ఈ నిధుల్లో నుంచి విద్యానగర్‌లో రూ.12 లక్షలు అభివృద్ధి పనుల కోసం మంజూరు అయ్యాయని, సదరు పనులను కాంగ్రెస్ నేతలు ప్రారంభించిన సమయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి సహకారంతో మంజూరైనట్లు తప్పుడు ప్రచారం చేసుకున్నారని ఆరోపించారు. 18 నెలలుగా సిరిసిల్లలో అభివృద్ధికి సంబంధించి నయాపైసా నిధులు ఇవ్వడంలేదని విమర్శించారు. వేములవాడలో కోట్ల నిధులతో అభివృద్ధి చేస్తున్న ఆది శ్రీనివాస్‌కు సిరిసిల్లలో నిలిచిపోయిన రూ.40 కోట్లు నిధులు మంజూరు చేయించాలని వినతిపత్రం ఇస్తే కనీసం ఎటువంటి స్పందన లేదన్నారు. బీఆర్ఎస్ నాయకుడు దార్ల సందీప్ మాట్లాడుతూ, సిరిసిల్ల పట్టణంలో అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ నేతలు ఆత్మవిమర్శ చేసుకోవాలని హితవుపలికారు. తమ పాలకవర్గం తెచ్చిన నిధులకు మీరు కొబ్బరికాయలు కొడుతూ తప్పుడు ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, మ్యాన రవి, వెంగళ శ్రీనివాస్, గుండ్లపల్లి పూర్ణచందర్, గడ్డం భాస్కర్, పోచవేని ఎల్లయ్య, మామిడాల కృష్ణ, సురేశ్, పోరండ్ల రమేశ్, సబ్బని హరీశ్, కంచర్ల రవిగౌడ్, బూర బాబి, కత్తెర వరుణ తదితరులున్నారు.

కేటీఆర్‌ను విమర్శిస్తే సహించేది లేదు

- పరిపాలన చేతగాక డైవర్షన్ పాలిటిక్స్
- కాంగ్రెస్ విమర్శలపై బీఆర్ఎస్ నేతల ఆగ్రహం

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

సిరిసిల్ల టౌన్, జూన్ 20 : సీఎం రేవంత్‌రెడ్డి మెప్పు కోసం కేటీఆర్‌పై నిరాధార విమర్శలు చేస్తే సహించేదిలేదని బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం సిరిసిల్లలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు అందె సుభాష్, కొమ్ము బాలయ్య, మాట్ల మధు కాంగ్రెస్ నేత గజ్జెల కాంతం కేటీఆర్‌ను ఉద్దేశించి తప్పుడు కూతలు కూస్తున్నాడని విమర్శించారు. దమ్ముంటే ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుచేయడం చేతగాని రేవంత్‌రెడ్డిపై మాట్లాడాలని హితవుపలికారు. మీరు చేసిన విమర్శలపై సిరిసిల్లకు వచ్చి నిరూపణ చేయాలని డిమాండ్ చేశారు. గతంలో బీఆర్ఎస్ ఉన్నప్పుడు లబ్ధిపొందిన మీరు స్వార్థప్రయోజనాల కోసం కాంగ్రెస్‌లో చేరి కేటీఆర్‌ను విమర్శిస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు కోటికిపైగా ఉన్నారని మేమంతా ఏకమైతే మీలాంటి వారు రోడ్లపైకి రాలేరని గుర్తుంచుకోవాలన్నారు. తెలంగాణ జలాలను చంద్రబాబు దోపిడీ చేస్తుంటే రేవంత్‌రెడ్డి కనీసం మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. దళిత నాయకులను అడ్డుపెట్టుకొని ఎంతకాలం రాజకీయం చేయలేరన్నారు. కేటీఆర్‌ను విమర్శించిన గజ్జెల కాంతం దమ్ముంటే సిరిసిల్లకు రావాలని సవాల్ విసిరారు. వయసుతో పాటు వ్యక్తులకు విజ్ఞత ఉండాలని హితవుపలికారు. రాజకీయ విమర్శలు చేయాలి కాని, వ్యక్తిగత విమర్శలు చేస్తే తరిమికొడతామని హెచ్చరించారు. కుంబాల మల్లారెడ్డి, సుంకపాక మనోజ్‌కుమార్, సిలివేరి చిరంజీవి, కత్తెర వరుణ్, గుండు ప్రేమ్‌కుమార్, కందుకూరి రామాగౌడ్, పంగ మధు, షాదాబ్ ఉన్నారు.

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు సుభాష్, బాలయ్య, మధు

ఖబడ్దార్ గజ్జెలకాంతం

వేములవాడ, జూన్ 20 : మాజీ మంత్రి కేటీఆర్‌పై అర్థంలేని ఆరోపణలు చేస్తే ఖబడ్దార్ గజ్జెల కాంతం అని వేములవాడలో బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు. వేములవాడలో విలేకరుల సమావేశంలో మాజీ కౌన్సిలర్ నిమశెట్టి విజయ్ మాట్లాడుతూ, కేటీఆర్ తెలంగాణ యువతకు ఐకాన్, హైదరాబాద్ ఐటీ పరిశ్రమను అభివృద్ధి చేసి ప్రపంచానికి చూపిన ఘనుడన్నారు. నాడు మంత్రి కొండా సురేఖ, నేడు నువ్వు ఇదేనా మీ కాంగ్రెస్ నాయకుల సంస్కృతని ప్రశ్నించారు. ఆధారాలు ఉంటే మీడియా ద్వా రా బయట పెట్టు కాని, తమ నాయకునిపై అర్థం లేని విమర్శలు చేస్తే ఖబర్దార్ రాష్ట్రంలో తిరగనివ్వమని హెచ్చరించారు. మాజీ కౌన్సిలర్లు జోగిని శంకర్, సిరిగిరి రామ్‌చందర్, కుమ్మరి శ్రీనివాస్, మాజీ సర్పంచులు సుమన్, తిరుపతి, నాయకులు దమ్మ భాస్కర్, కిరణ్, సందీప్ ఉన్నారు.

అంబులెన్సుకు దారేది.?

సిరిసిల్ల ప్రధాన దవాఖానలో బైకులు అడ్డదిడ్డంగా నిలుపడంతో దారిలేక ఆగిపోయిన అంబులెన్సు

రాజన్న సిరిసిల్ల, జూన్ 20 (నమస్తే తెలంగాణ) : జిల్లా కేంద్రంలోని ప్రధాన దవాఖానలో పరిస్థితి. వివిధ గ్రామాల నుంచి పనుల కోసం వచ్చివెళ్లే వారంతా తమ ద్విచక్రవాహనాలను దవాఖానలో పార్కింగ్ చేస్తుండడంతో ఎమర్జెన్సీ సేవలకు అంతరాయం ఏర్పడుతుంది. అంబులెన్సు వెళ్లడానికి దారి లేని పరిస్థితి నెలకొంది. దవాఖానలో చికిత్స కోసం కాకుండా బయటి పనుల కోసం వచ్చిన వారే ఇక్కడ వాహనాలను ఉదయం నుంచి రాత్రి వరకు పార్కింగ్ చేస్తున్నారని సిబ్బంది చెపుతున్నారు. దీంతో వైద్యులు, రోగులు తమ వాహనాలు నిలిపేందుకు స్థలం లేక ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యను అధికారులు పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

మద్యం తాగి వాహనాలు నడపొద్దు

సిరిసిల్ల రూరల్,జూన్ 20: మద్యం తాగి వాహనాలను నడపొద్దని సీఐ మొగిలి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం తంగళ్లపల్లి మండలకేంద్రంలో సిరిసిల్ల-సిద్దిపేట రహదారిపై ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానా విధించారు. ఎస్ఐ రామ్మోహన్, ట్రెయినీ ఎస్ఐలు వినితారెడ్డి, శ్రీనివాస్‌లు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

మద్యంతాగి వాహనాలు నడిపిన వారికి జైలు

కౌన్సిలింగ్ ఇస్తున్న సీఐ వీర ప్రసాద్

వేములవాడ, జూన్ 20 : మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి జరిమానాతో పాటు జైలు శిక్షను వేములవాడ జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి ప్రవీణ్ విధించినట్లు వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్ శుక్రవారం తెలిపారు. జిల్లా ఎస్పీ మహేశ్ బీ గితె దేశాల మేరకు.. 14 రోజులుగా వేములవాడ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించినట్లు తెలిపారు. 28 మంది మందుబాబులు పట్టుబడగా, కోర్టులో హా జరు పరచామన్నారు. దీనిలో రెండో సారి పట్టుబడిన వ్యక్తికి పది రోజుల జైలు శిక్ష, 3వేల నగదు జరిమానా విధించారని పేర్కొన్నారు. ఇక 13 మందికి ఒక్కొక్కరికీ రూ. మూడు వేల జరిమానా, ముగ్గురికి మూడు వేల రూపాయల చొప్పున నగదు జరిమానా రెండు రోజుల జైలు శిక్ష, ఒకరికి ఐదు రోజుల జైలు శిక్ష రూ. 3 వేల జరిమానా, ఆరుగురికి నాలుగు రోజుల జైలు శిక్ష 4వేల రూపాయల జరిమానా, మరో నలుగురికి రెండు రోజుల జైలు శిక్ష ఒక్కొక్కరికీ మూడు వేల రూపాయల చొప్పున జరిమానా న్యాయమూర్తి విధించారని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించి మరోసారి మ ద్యం తాగి వాహనం నడపమని ప్రతిజ్ఞ చేయించినట్లు తెలిపారు. ఇక్కడ పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ రాజు ఉన్నారు.

స్వయం ఉపాధిని ఎంచుకోవాలి

ఎల్లారెడ్డిపేట, జూన్ 20 : మహిళలు స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని ఆర్థిక సాధికారత సాధించాలని సెర్ప్ డీపీఎం వీరయ్య తెలిపారు. శుక్రవారం మండల సమాఖ్య కార్యాలయంలో స్వీప్‌లో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో నూతన వ్యాపారాలను ప్రారంభించే మహిళా సంఘ సభ్యులు 25 మందికి సీఆర్‌పీగా నియామకం కోసం మౌఖిక, లిఖిత పరీక్షలు నిర్వహించారు. దీనిలో వీర్నపల్లి బ్లాక్ కింద ఉన్న వీర్నపల్లి, గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట మండలాల్లోని మహిళా సంఘాల్లోని అనుభవం ఉన్న వారికి పరీక్ష నిర్వహించారు. సెర్ప్ కన్సల్టెంట్ అరుణ్ కుమార్, జిల్లా ఇన్‌చార్జి డీపీఎం శ్రీనివాస్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, వీర్నపల్లి ఏపీఎం నర్సయ్య, గంభీరావుపేట ఏపీఎం సుదర్శన్, ఎల్లారెడ్డిపేట ఏపీఎం మల్లేశం, వీర్నపల్లి బ్లాక్ పాలక వర్గ సభ్యులు, సీసీలు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు

ముస్తాబాద్, జూన్ 20 : మండలంలోని పోతుగల్‌తండా, సేవాలాల్ తండా, బంధనకల్ గ్రామాల్లో ఎల్లారెడ్డిపేట్ ఎక్సైజ్ సిబ్బంది, డిస్టిక్ టాస్క్ ఫోర్స్ అధికారులు గురువారం గుడుంబా స్థావరాలు.. బంధనకల్ గ్రామంలో ఓ కిరాణా షాప్‌పై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 400 కిలోల బెల్లం, 80 కిలోల పట్టిక, 7 లీటర్ల గుడుంబా, 100 లీటర్ల బెల్లం పాకాన్ని ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సిబ్బంది తెలిపారు. ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు చేసి, మినీ వ్యాన్ సీజ్ చేసినట్లు తెలిపారు. ఎక్సైజ్ ఇన్‌చార్జి సీఐ డిస్టిక్ టాస్క్ ఫోర్స్ ఎస్సై శైలజ, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ బాధ్యతల స్వీకరణ

ఎల్లారెడ్డిపేట, జూన్ 20 : దుమాలలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ మంజీత్‌ను విధుల నుంచి తప్పించినట్లు ఈఎంఆర్ఎస్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ చేయగా, శుక్రవారం నూతన ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా ఆర్ఎస్ యాదవ్ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే గొప్ప సంస్థగా దుమాల ఈఎంఆర్ఎస్‌కు మంచి పేరుందని దానిలో మరిన్ని మెరుగైన ఫలితాలు వచ్చేందుకు అందరి సహకారం కావాలని కోరారు. తొలగించిన సిబ్బంది పునర్నియామకంపై ఇంకా ఎలాంటి ఉత్తర్వులు రా లేదని తెలిపారు. నాన్ టీచింగ్ స్టాఫ్ మాత్రం నాలుగో రోజు పాఠశాల ముందు నిరసన తెలిపారు.

పీఏసీఎస్ ఇన్‌చార్జి చైర్మన్‌గా బాధ్యతల స్వీకరణ

ఇల్లంతకుంట, జూన్ 20 : మండల కేంద్రంలోని పీఏసీఎస్ ఇన్‌చార్జి చైర్మన్‌గా గొడుగు తిరుపతి శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. నూతన చైర్మన్‌ను బీఆర్ఎస్ నాయకులు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ మాట్లాడుతూ, రైతులకు అందుబాటులో ఉండి వారికి కావాల్సిన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచడానికి కృషి చేస్తానన్నారు. మాజీ ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్య, బీఆర్ఎస్ నాయకులు ఉడుతల వెంకన్న, రాజిరెడ్డి, సాదుల్, కొట్టె వెంకటి, పరశురాం, మహేశ్, భాస్కర్, రవి, జనార్ధన్, అనిల్ పాల్గొన్నారు.

అనుమతి ఓ చోట.. డంపింగ్ మరోచోట

ప్రజా పనుల పేరుతో ఇసుక దందా

ఎల్లారెడ్డిపేట, జూన్ 20: కొత్తగా ఏర్పడిన ఇసుక రీచ్‌ల నుంచి ప్రభుత్వ అభివృద్ధి పనులకు ఇసుకను తరలిస్తున్నారు. అయితే ఇదే అదనుగా భావించిన కొందరు నాయకులు అమాయక ట్రాక్టర్ యాజమానులను ఆసరాగా చేసుకుంటున్నారు. తాము చెప్పినట్టుగా కొన్ని ట్రిప్పుల ఇసుకను అభివృద్ధి పనులకు, మిగతాది ప్రైవేట్ వ్యక్తుల నిర్మాణ పనుల వద్ద పోయాలని హుకుం జారీ చేస్తున్నారు. ప్రైవేట్ వ్యక్తుల వద్ద పోసిన ఇసుకకు సదరు నాయకులు ఎక్కువ డబ్బులు తీసుకుని, యజమానులకు మాత్రం తక్కువ ఇస్తున్నట్లు విమర్శలున్నాయి. మధ్యవర్తుల కారణంగా ఇసుక ధరలు పెంపునకు కారణం అవుతున్నట్లు తెలుస్తున్నది. ఒకవేళ మధ్యవర్తులు చెప్పిన ధరకు పోయకపోతే వారు ఇబ్బంది పెడుతున్నారని ట్రాక్టర్ యజమానులు వాపోతున్నారు.

పదిర వాగు నుంచి ఇసుకను తరలించేందుకు లోడై ఉన్న ట్రాక్టర్లు

పరామర్శిస్తున్న చల్మెడ లక్ష్మీనరసింహారావు

పండరీనాథ్ కుటుంబానికి చల్మెడ పరామర్శ

వేములవాడ, జూన్ 20: పట్టణంలోని సుబ్రహ్మణ్యంనగర్ చెందిన పండరీనాథ్ ఓ ప్రమాదంలో మృతి చెందగా, శుక్రవారం బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట నాయకులు మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, మాజీ కౌన్సిలర్ సిరిగిరి రామ్‌చందర్, నాయకులు సందీప్, దేవరాజు, మధు, సుమన్, ఉపేందర్, భరత్ ఉన్నారు.

రాజన్న అనుబంధ ఆలయాల పరిశీలన

వేములవాడ టౌన్, జూన్ 20 : వేములవాడ రాజన్న అనుబంధ దేవాలయాలైన బద్దిపోచమ్మ, శ్రీభీమేశ్వరాలయం, మహాలక్ష్మి ఆలయాలను శుక్రవారం ఆలయ ఇన్‌చార్జి ఈవో రాధాబాయి సందర్శించారు. రాబోయే ఆషాఢమాసంలో బద్దిపోచమ్మ ఆలయంలో జరుగబోయే బోనాల పండుగ జాతరపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం భీమేశ్వరాలయం ప్రాంగణాన్ని పరిశీలించారు. వారి వెంట ఆలయ ప్రొటోకాల్ ఏఈవో గోవింద్ అశోక్‌కుమార్, అనుబంధ ఆలయ పర్యవేక్షకులు వెంకట ప్రసాద్ సిబ్బంది ఉన్నారు.

క్రీడలకు పెద్దపీట : విప్

చందుర్తి, జూన్ 20 : ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలం లోని మూడపల్లి గ్రామంలో ని క్రీడా మైదానంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనరెడ్డితో కలిసి మినీ స్టేడియం కోసం శుక్రవారం స్థలాన్ని పరిశీలించారు. వేములవాడ నియోజకవర్గ పరిధిలో మూడపల్లి గ్రామంలో 6 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. వేములవాడలో నిలిచిపోయిన మినీ స్టేడియం పనులు, సిరిసిల్లలో మినీ స్టేడియం నిర్మాణం కోసం భూమి సేకరణ పూర్తయిందన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర స్థాయి వాలీబాల్, కబడ్డి పోటీలు జిల్లా పరిధిలో తన వంతు ప్రోత్సాహకం ఉంటుందన్నారు. తహసీల్దార్ శ్రీనివాస్,ఏఎంసీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, మాజీ జడ్పీటీసీ సభ్యుడు నాగం కుమార్, మాజీ సర్పంచ్ సంటి ఏసుదాసు, దూది శ్రీనివాస్ రెడ్డి, ముకుంద రెడ్డి ఉన్నారు.

టీబీ నిర్మూలనకు కృషి

రుద్రంగి, జూన్ 20 : టీబీ నిర్మూలనకు కృషి చేస్తున్నామని మండల వైద్యాధికారి సురేశ్ కుమార్ అన్నారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలకేంద్రంలోని పంచాయతీ కార్యాలయ ఆవరణలో టీబీతో బాధపడుతున్న వారికి వైద్య సిబ్బంది పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ, జిల్లా వైద్యాధికారి రజిత అదేశాల మేరకు.. టీబీ వ్యాధిపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని టీబీ వ్యాధి గ్రస్తులు సరైన జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎంఎల్‌హెచ్‌పీలు అర్చన, లక్ష్మీప్రసన్న, సుపర్‌వైజర్లు కౌసల్య, గంగాధర్, ఏఎన్ఎంలు విజయ, లావణ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

బోయినపల్లి రూరల్, జూన్ 20: మండలంలోని విలాసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు మత్తు పదార్థాలు సేవించడంతో కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై రాజ్ కుమార్ సూచించారు. ఉపాధ్యాయులు పోలీసులు ఉన్నారు.

మొక్కలు నాటడం సంతోషంగా ఉంది

బోయినపల్లి రూరల్, జూన్ 20 : రత్నంపేటలో తన పుట్టిన రోజు సందర్భంగా బీఆర్ఎస్ బీసీసెల్ అధ్యక్షుడు గురజాల కోటి ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో మొక్కలు నాటారు, అలాగే తడగొండలో చిందం వనజ, శశి మొక్క నాటారు. మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా హరితసేన కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటడం సంతోషంగా ఉందన్నారు. చిందం రమేశ్, జాహ్నవి, శ్రీను, హయాని, అనన్య, హరితసేన సభ్యుడు కమల్ గౌడ్ ఉన్నారు.

విద్యుత్ సాంక్షన్ లేని కనెక్షన్ల తొలగింపు

కోనరావుపేట, జూన్ 20: వ్యవసాయ సాగు కోసం అక్రమంగా వినియోగిస్తున్న విద్యుత్ కనెక్షన్లను మాత్రమే తొలగిసస్తున్నట్లు సెస్ ఏఈ విద్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొలనూర్ గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్‌పై అత్యధిక లోడ్ పడుతుందని, తద్వారా పంటలు సక్రమంగా పండిస్తలేమని కొందరు రైతులు వాపోయారు. వెంటనే అనుమతి లేకుండా అనాధికారంగా ఐదు మోటర్ కనెక్షలను మాత్రమే తొలగించాలని పలువురు రైతులు ఫిర్యాదు చేయగా, వాటిని తొలగించామని సెస్ ఏఈ దివ్య చెప్పారు.

అదనపు తరగతి గదులను ఏర్పాటు చేయాలి

గంభీరావుపేట, జూన్ 20: మండలంలోని గోరంటాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థుల తల్లిదండ్రులు, మాజీ ప్రజాప్రతినిధులతో విద్యాకమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పాఠశాలలో వసతులు, విద్యార్థులు, ఉపాధ్యాయుల సంఖ్య తదితర అంశాలపై వారు చర్చించుకున్నారు. విద్యార్థుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని అట్టి గదుల నిర్మాణం ఇతర ప్రైవేటు నిధులతో అయిన పూర్తి చేయాలని తల్లిదండ్రులు సమావేశంలో కోరారు. పాఠశాల హెచ్ఎంలు మనోహర్‌రెడ్డి, జ్యోతి, మాజీ ప్రజాప్రతినిధులు కొమిరిశెట్టి లక్ష్మణ్, తిరుపతి, అంజిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ రాగుల అంజిరెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

అటవీ అధికారుల సర్వే

వీర్నపల్లి, జూన్ 20 : మండలంలోని రంగంపేటలోని పోడు రైతుల భూముల సర్వే శుక్రవారం ప్రారంభమైంది. పలువురు ఎస్టీ రైతులకు చెందిన భూములను ఎఫ్ఎస్‌వోలు పద్మలత, సక్కరాం ఆధ్వర్యంలో సర్వే చేపట్టారు. బుధవారం అటవీ అధికారులు సర్వే చేయడానికి రాగా, గ్రామస్తులు అడ్డుకున్న విషయం తెలిసిందే. ఏండ్ల నుంచి సాగు చేసుకుంటున్న భూముల్లో సర్వే చేయనీయమని నిరసన చేపట్టగా, కేవలం ఎస్టీలకు చెందిన భూములు సర్వే చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. దీంతో రైతులు సర్వేకు సహకరించారు.

క్షయ వ్యాధిని నిర్మూలించడమే లక్ష్యం

ఇల్లంతకుంట, జూన్ 20 : క్షయ వ్యాధి నిర్మూలించడమే ప్రభుత్వ లక్ష్యమని డాక్టర్ కట్ట రమేశ్ అన్నారు. శుక్రవారం మండలంలోని ముస్కానిపేట, పత్తికుంట పల్లి, కేశన్న పల్లి గ్రామాలలోని గాలిపెల్లి పల్లె దావఖాన ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి టీబీ ముక్తా భారత్ అభియాన్ ప్రోగ్రామంలో భాగంగా రెండు గ్రామాల్లో వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. ఇందులో 85 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా 10 మంది అనుమానితుల శాంపిల్స్ సేకరించి ల్యాబ్‌కు పంపించామన్నారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ సూపర్‌వైజర్ నాగరాజు, హెచ్ఈవో వెకంటరమణ, జవహర్, శోభారాణి, ఏఎన్ఎం కవిత, ఐసీటీసీ ల్యాబ్ టెక్నీషియన్ ప్రకాశ్, కౌన్సిలర్ సురేశ్, ఆశ కార్యకర్తలు ఉన్నారు.